పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో రికార్డులు పరిశీలించిన డిఐజి

విశాలాంధ్ర-పాయకరావుపేట: విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి పాయకరావుపేట పోలీస్ స్టేషన్ సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలని, రాత్రిపూట గస్తీలు పెంచాలని, గంజాయి నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం డి.ఎస్.పి. జి.ఆర్.ఆర్. మోహన్, పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్. రాయవరం సిఐలు జి. అప్పన్న, కుమారస్వామి, ఎల్. రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జలాశయంలో 5లక్షల చేప పిల్లలను విడుదల చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-నాతవరం: ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నాతవరం మండలం తాండవ జలాశయంలో 5లక్షల చేప పిల్లలను కలెక్టర్ విజయకృష్ణన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్యకారుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.వి.రమణ, తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీఓ ఉషశ్రీ, జిల్లా మత్స్యశాఖ అధికారి పీ.ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ ఫిషరీస్ ఎస్ కె. జాస్మిన్, ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ టీ.నాగమణి, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు గురునాధరావు, మత్స్యకార సిబ్బందితో పాటు నాతవరం ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స, మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మాజీ జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, మాజీ తాండవ రిజర్వాయర్ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మాజీ ఎంపీపీలు సింగంపల్లి సన్యాసిదేముడు, నేతల విజయ్ కుమార్, చమ్మచింత సర్పంచ్ వెలగడ కొండబాబు, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అప్పన విజయ్ భాస్కర్, మాజీ ఎంపీటీసీ సూకరాజు, టీడీపీ నాయకులు ప్రగడ కృష్ణ, బివి.ప్రవీణ్ కుమార్, కశింకోట గోవిందు, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగాలే దిగబడికి ప్రమాణకం

జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు

విశాలాంధ్ర-నబ్బవరం: పంట కోత ప్రయోగాలే పంటల దిగుబడికి ప్రామాణికమని జిల్లా వ్యవసాయ అధికారి బి. మోహన్ రావు అన్నారు. మండలంలోని నారపాడు గ్రామంలో గురువారం చేపట్టిన వరి పంట కోత ప్రయోగాన్ని ఆయన పరిశీలించారు. వరి పంట కోత ప్రయోగాలను వల్ల జిల్లాలో వరి పంట దిగుబడి సరళి తెలుసుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సహాయ కులకు వారికి కేటాయించిన వరి పంట కోత ప్రయోగాలను అత్యంత జాగ్రత్తతో పలు అంశాలను పరిగణలోనికి తీసుకో వాలని సూచించారు. జిల్లాలో వరి వంట నాట్లు దగ్గర నుంచి కోతకు వచ్చే సమయం వరకు సమయానుకూలంగా వర్షపాతం నమోదు అవ్వడం వల్ల వరి పంటలో మంచి దిగుబడులు రైతాంగానికి వస్తాయని ఆశ భావన వ్యక్తం చేయడమైంది. ప్రస్తుతం ఈ ప్లాట్ లో 5 /5 మీటర్లు ప్లాట్లో 20.07 కిలోల దిగుబడి రావడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి పోతల సత్యనారాయణ , ఎడిఓ వసంతకుమారి ఏఎస్ఓ రమాదేవి , టాటా ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి చల్లా వాసు , గ్రామ వ్యవసాయ సహాయకులు హరీష్, అప్పారావు పాల్గొన్నారు.

సబ్బవరం మండలంలో నేడు విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర-సబ్బవరం : సబ్బవరం మండలంలో సబ్బవరం-01 & 02 సెక్షన్స్ పరిధిలోని 33 కె. వి ఫీడర్ ప్రీ మాన్సూన్ ఇన్స్పెక్షన్ వర్క్ కారణంగా ఈనెల 22 శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 02 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. సబ్బవరం మరియు అంతకపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని సబ్బవరం మండలం లోని అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున ఆయా గ్రామాల ఏపీఈపిడిసిఎల్ విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ-పరవాడ: పెదముషిడివాడ సబ్ స్టేషన్ నిర్వహణ పనుల్లో భాగంగా పలు గ్రామాల్లో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయునున్నట్లు ఏపీ ఈపీడీసీఎల్ కసింకోట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.రామకృష్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పెదముషిడివాడ, కన్నూరు పంచాయతీ గ్రామాలతో పాటు లంకెలపాలెం, మంత్రిపాలెం, ఈ.మర్రిపాలెం, గొన్నవానిపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని ఆయన కోరారు.

నేడు గండి బాబ్జి ఏపిసిఓజిఎఫ్ఎల్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-సబ్బవరం: ఈ నెల 22 శుక్రవారం మధ్యాహ్నం 12:30 గం.లకు టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గండి బాబ్జి ఎపి కో -ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మెన్ గా ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు టీడీపీ వర్గాలు తెలిపారు.గండి బాబ్జి ప్రమాణస్వీకారం విజయవాడ ఆటోనగర్, ఆయిల్ ఫెడరేషన్ ప్రధాన కార్యాలయం నందు నిర్వహించబడును. కావున పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ స్థాయి కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు అందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా కోరారు.

ఘనంగా చమ్మచింత నల్లకొండమ్మ అమ్మవారి వార్షికోత్సవం

విశాలాంధ్ర-నాతవరం: నాతవరం మండలం చమ్మచింత గ్రామస్థుల ఇలవేల్పు శ్రీ నల్లకొండమ్మ అమ్మవారి వార్షికోత్సవంను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

23న సామాజిక తనిఖీలపై ప్రజా వేదిక

విశాలాంధ్ర-నక్కపల్లి: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పై మండలములో 33 గ్రామ పంచాయతీలకు గాను ఈనెల 5 నుండి 22 వరకు సామాజిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని ఎంపీడీవో దెందుకూరి సీతారామ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సామాజిక తనిఖీలు చేపట్టి నివేదికలను ఈనెల 23న స్త్రీ శక్తి భవనంలో ప్రజా వేదిక నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు అన్ని శాఖల హాజరవుతారని తెలిపారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-మాకవరపాలెం :57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మాకవరపాలెం శాఖా గ్రంథాలయంలో ముగింపు కార్యక్రమంలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఎంఈఓ పీఎస్ఎన్ మూర్తి చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. గౌతి మి కేళా క్రిత్రం అధ్యక్షులు రంగరాజు గారు మరియు శేషు మాష్టార్ గారు మరియు కె. రత్నమాల, రాచపల్లి ప్రధానోపాధ్యాయురాలు బోలెం పద్మావతి చేతుల మీదుగా కూడా బహుమతి ప్రదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రంథాలయంధికారిణి చంద్రకళ ని శాలువాతో సత్కరించారు.

వైభవంగా మరిడిమాంబ జాతర

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో దార్లపూడి గ్రామంలోని శ్రీ మరిడిమాంబ అమ్మవారు జాతర వైభవంగా జరిగింది. గురువారం ఉదయం నుండి భక్తులు అమ్మవారి గుడికి వచ్చి దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా భారీ విద్యుత్ అలంకరణ పెట్టగా బాణాసంచా కాల్చారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వివిధ రకాల సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జాతర దృష్టిలో ఉంచుకొని ఎస్సై విభూషణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారిని పలువురు రాజకీయ నాయకులు దర్శించుకున్నారు.

10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలు ప్రదానం

విశాలాంధ్ర-మాడుగుల: మాడుగుల మోదమాంబ హైస్కూల్ ప్రిన్సిపల్ గొల్లవిల్లి నాగమణి తన భర్త, గొల్లవిల్లి వరహా మూర్తి జయంతిని పురస్కరించుకుని మాడుగుల మండలం ఎం.కోడూరు ఉన్నత పాఠశాలలో 2024 మార్చిలో జరిగిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు జ్ఞాపికలతో పాటుగా రూ.18,000 ల నగదు పురస్కారాలను అందజేశారు. మొదటి బహుమతిగా రూ.10,000, రెండవ బహుమతిగా రూ.5,000, మూడవ బహుమతిగా రూ.3,000 నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ తన భర్త ఇదే పాఠశాలలో 5వ తరగతి వరకు చదువుకున్నారని, పాఠశాల సౌకర్యం లేని ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలను విద్యావంతులను చేయటానికి కృషి చేశారని తెలియజేశారు. తన భర్త ఆశయ సాధన కోసం ప్రతి ఏడాది ఆయన జన్మదినం సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించి, ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. నగదు పురస్కారాలు అందించి, తమ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న నాగమణికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గొల్లవిల్లి అప్పారావు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన కొప్పుల వెలమ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ సూర్యచంద్ర

విశాలాంధ్ర-నాతవరం: రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర గురువారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర సచివాలయంలో ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తనకు ఈ పదవి ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతంతో పాటు కార్పొరేషన్ డైరెక్టర్ గా తన బాధ్యతలకు న్యాయం చేస్తామని సూర్యచంద్ర తెలిపారు.

కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించండి

- క్లెయిమ్‌లు తక్షణ పరిష్కారం చేయాలి
- కోన లక్ష్మణ డిమాండ్

విశాలాంధ్ర-అనకాపల్లి: భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లెయిమ్ల పరిష్కారంలో ప్రభుత్వం నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణకార్మిక సంఘం ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. అసెంబ్లీ లో తాడేపల్లిగూడెం, తణుకు ఎమ్మెల్యేలు... భవననిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు పునరుద్ధరణ, కార్మికులపై మంగళవారం అసెంబ్లీలో స్పష్టత కోరగా... కార్మికశాఖ మంత్రి వి.సుభాష్ తప్పుడు సమాచారం ఇవ్వడాన్ని లక్ష్మణ తప్పు పట్టారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పై శాసనసభలో మంత్రి ఇచ్చిన సమాధానం కార్మికవర్గానికి సంతృప్తి కలిగించలేదన్నారు. సంక్షేమ బోర్డులో రూ. వెయ్యి కోట్ల నిధులు ఉన్నాయని ఒకపక్క చెబుతూనే క్లెయిమ్ల పరిష్కారాన్ని పరిశీలిస్తామని మంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. సంక్షేమ బోర్డు ద్వారా లబ్ధి పొందే కార్మికులు, ప్రభుత్వ పథకాలలో కూడా రెండో సారి ప్రయోజనం పొందుతున్నారన్న అనవసరపు సందేహాన్ని మంత్రి వ్యక్తం చేశారని, అందువల్లనే క్లెయిమ్ల పరిష్కారాన్ని పరిశీలిస్తామని అనడం సమస్యని పక్కదారి పట్టించడమే అవుతుందని లక్ష్మణ అన్నారు. ఇదే సందేహం వ్యక్తం చేసిన గత జగన్ ప్రభుత్వం, 2019 నవంబరులో క్లెయిమ్ల చెల్లింపులను నిలిపివేస్తూ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. దాంతో రాష్ట్రంలో 42 వేల క్లెయిమ్లు పెండింగులో ఉన్నాయని గుర్తు చేశారు. సంక్షేమ బోర్డు పునరుద్ధరణపై నిర్దిష్ట హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు పరిశీలిస్తామని చెప్పడం మాట మార్చడమేనని ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించుకోవాలని, చెల్లింపుల సమస్య పరిష్కరించాలని, దారి మళ్లించిన నిధులను తిరిగి జమ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో బోర్డ్ పునరుద్ధరణకు రూ.కోటి సొంత నిధులు ఇస్తామని పవన్ కల్యాణ్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఆయుష్ విభాగం పై ఆశా కార్యకర్తలకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-యస్. రాయవరం: వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆయుష్ విభాగంపై ఆశా కార్యకర్తలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద కొరుప్రోలు ఆయుష్ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆర్. సుజాత మాట్లాడుతూ.... ఆయుర్వేద మందులు వినియోగం దానివల్ల కలిగే ఉపయోగాలు ప్రజలకు ఆశా కార్యకర్తలు వివరించాలని సూచించారు .ఈ సందర్భంగా వ్యాధులకు సంబంధించి చిట్కాలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి వాసంతి, వైద్య సిబ్బంది టీ నాగేశ్వరరావు ,ఎం .రత్నం, సూర్యకుమారి ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం

విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలంలోని కొర్లయ్యపేట గ్రామంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని వైసిపి గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు హరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మత్స్యకార దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మోసా శ్రీను, మైలపల్లి కోటి, సూరాడ అజయ్, పేర్ల వాసు, చొక్కా అప్పలరాజు, సూరాడ నల్లబాబు, పిరమాళ్ల అప్పలరాజు, చొక్కా అమ్మోరియ్య, మైలపల్లి శివాజీ, సూరాడ గోపి, సూరాడ అమ్మోరియ్య, బొడ్డు జాన్ కిషోర్, డి.బాబుజి తదితరులు పాల్గొన్నారు.

డిపిఓ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-నబ్బవరం: మండలంలోని అనకాపల్లి జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీషారాణి గురువారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆమె మండలంలోని అసకపల్లి,బాట జంగాలపాలెం, పైడివాడ అగ్రహారం, గొల్లలపాలెం పంచాయతీలలో సందర్శించి ఆయా గ్రామాలలో సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. గ్రామపంచాయతీలలో జరుగుతున్న స్వర్ణాంధ్ర సర్వే మీద సిబ్బంది తో రివ్యూ నిర్వహించారు.స్వర్ణాంధ్ర సర్వే రికార్డులు పరిశీలించారు. సర్వే ను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆమెతోపాటు డిపిఆర్ సి నాగలక్ష్మి కూడా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డిచైతన్య, ఆయా గ్రామాల కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విద్యార్థినిపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పాయకరావుపేట: న్యాయ విద్యార్థిని పై సామూహిక లైంగిక దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఎం.బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులకు, మహిళలకు రక్షణ కల్పించడంలో, నిర్భయ, మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలో రోజురోజుకు అత్యాచార ఘటనలు ఎక్కువవుతున్నాయని, యువత మద్యం, గంజాయి, మాదకద్రవ్యాలు అలవాటు పడి ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్నారన్నారు. యువత మద్యం, గంజాయి మాదకద్రవ్యాలు మత్తులో ఘటనలకు పాల్పడుతున్నారని వీటిని పూర్తిగా నిషేధించాలని అప్పుడే మహిళలపై అత్యాచారాలు తగ్గుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కే.అర్జున్, సింహాద్రి, ఝాన్సీ, హేమ తదితరులు పాల్గొన్నారు.

మాజీమంత్రి సత్యనారాయణ మృతికి చోడవరం వాకర్స్ క్లబ్ సంతాపం

విశాలాంధ్ర-చోడవరం: మాజీ మంత్రి దివంగత రెడ్డి సత్యనారాయణ మాస్టారు మృతికి సంతాపం తెలుపుతూ చోడవరం వాకర్స్ క్లబ్ గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాడుగుల ఎమ్మెల్యేగా, మంత్రిగా రెడ్డి సత్యనారాయణ చేసిన సేవలను, అలాగే క్రీడాకారునిగా వాకర్ గా తమతో పంచుకున్న అనుభవాలను నెమరు వేసుకున్నారు. చోడవరం వాకర్స్ క్లబ్ కు మాజీ మంత్రి దివంగత నేత కాలం గౌరవ అధ్యక్షులుగా పని చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఓరుగంటి రాంబాబు, పి. రాజశేఖర్, కే.వీ సుబ్రహ్మణ్యం, ఎం.జె మనోహర్, క్లబ్ జనరల్ సెక్రెటరీ జాజుల జగ్గారావు, ట్రెజరర్ సూరిబాబు, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

23న సామాజిక తనిఖీలు పై ప్రజా వేదిక

విశాలాంధ్ర-నక్కపల్లి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పై మండలములో 33 గ్రామ పంచాయతీలకు గాను ఈనెల 5 నుండి 22 వరకు సామాజిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని ఎంపీడీవో దెందుకూరి సీతారామ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సామాజిక తనిఖీలు చేపట్టి నివేదికలను ఈనెల 23న భవనంలో ప్రజా వేదిక నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు అన్ని శాఖల హాజరవుతారని తెలిపారు.

సాగునీటికై రైతుల పాట్లు...!



విశాలాంధ్ర-యస్. రాయవరం : మండలంలోని ఎస్. రాయవరం పంట కాలువ ద్వారా సాగు చేసే రైతులు సాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు పెనుగొల్లు గ్రోయిన్ వద్ద నుంచి వెళ్లే ఈ కాలువకు సాగునీరు సరఫరా నిలిచిపోయింది. వరాహ నదిలోని నీరు వస్తున్న పెనుగొల్లు గ్రోయిన్ దెబ్బతిన్నడంతో వర్షాకాలం సమయంలో తాత్కాలికంగా ఇసుక బస్తాలతో కట్టు వేయడం జరిగింది. వరదలు వచ్చిన సమయంలో నీరు సక్రమంగా ప్రవహించడంతో ఎస్. రాయవరం, పేట సూది పురం, సర్వశుద్ధి తదితర గ్రామాల రైతులు పంటలు వేశారు. వర్షాకాలం ముగిసిన కొద్ది రోజులు నీరు ప్రవహించింది. నదిలో తాత్కాలిక కట్టు కొంతమేర కొట్టుకొని పోయింది. దీంతో వచ్చే కొద్దిపాటి నీరు మరో మార్గంలో వెళ్లిపోవడం వల్ల ఎస్. రాయవరం కాలువకు నీరు నిలిచిపోయింది.

దీంతో రైతులు పంట చేతికొచ్చే సమయం కావడంతో నీరు లేకపోవడం వల్ల పేట సూది పురం, ఎస్. రాయవరం కు చెందిన పలువురు రైతులు పెనుగొల్లు గ్రోయిన్ వద్ద నీరు కోసం అవస్థలు పడుతూ ఇసుక బస్తాల చెక్కలు అడ్డుగా వేసి నీరు ప్రవహించే విధంగా తాత్కాలిక ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంత అవస్థ పడుతున్న రైతులు తమకు సాగునీరు అందేలాగా ఇరిగేషన్ అధికారులు కూడా పూర్తిస్థాయిలో సహకరించాలని కోరుతున్నారు. ఈ పనుల్లోని గ్రామ పెద్దలు అల్లాడ నాగరాజు, కరణం శివ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు భరోసా ఏది..?

తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఆందోళన

విశాలాంధ్ర-అచ్యుతాపురం : సముద్రతీరం కాలుష్యకోరలలో చిక్కుకొని చేపల వేట లేక తినడానికి తిండి లేక ఆర్థాకలితో అలమటిస్తూ దుర్భర జీవితం గడుపుతున్నామని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మత్స్యకార గ్రామమైన పూడిమడక సముద్ర తీరంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్న మత్స్యకారుల తలరాతలు మారడం లేదని మత్స్యకారుల వాపోయారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన మత్స్యకార భరోసా (వేట నిషేధభృతి) 20,000 తక్షణమే మత్స్యకారులకు అందించాలని డిమాండ్ చేశారు . ఎన్టిపిసిలో మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు . ప్రతి మత్యకారుడుకు 20 లక్షల ప్యాకేజీ ఇవ్వా లని, గ్రామం లో హస్పటల్ నిర్మించి వైద్య సదుపాయాలను అందించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉమ్మిడి కాసులమ్మ అప్పారావు , వైస్ ఎంపీపీ వాసుపల్లి పద్మ శ్రీనివాసరావు , మాజీ ఉపసర్పంచ్ చోడి పల్లి అప్పారావు , కో ఎంపిటిసి చేపల శ్రీరాములు, మత్స్యకార నాయకులు ఉమ్మిడి జగన్ , మేరుగు నరసయ్య , ఉమ్మిడి సత్తిబాబు , దూడ మసేను , ఎరిపల్లి ముత్యాలు అధిక సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.

మంత్రి కొల్లు రవీంద్రని కలిసిన చైర్మన్ ప్రగడ

విశాలంధ్ర-అచ్యుతాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ , గనులు , భూగర్భ వనురల శాఖ మంత్రి, అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్రని గురువారం రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ , ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వ రరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయవాడలో జరుగు ప్రమాణ స్వీకారానికి రావాలని మంత్రిని ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో జిల్లా టిఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి పొన్నమల్ల కొండబాబు, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన ఐ టీడీపీ బృందం

విశాలాంధ్ర-యస్. రాయవరం: రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేందర్ ను అనకాపల్లి జిల్లా ఐటీడీపీ బృందం కలిశారు. అమరావతి లోని చైర్మన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా అనకాపల్లి జిల్లా ఐ టిడిపి అధ్యక్షుడు భీమరశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలిసిన బృందం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట ఐ టిడిపి అధ్యక్షుడు ఎం. సతీష్, పార్లమెంటు స్థాయి సభ్యులు రాంబాబు, అనకాపల్లి నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు పీలా శ్రీనివాస్, సభ్యుడు కసిరెడ్డి కొండబాబు పాల్గొన్నారు.

పెదగొల్లలపాలెం వీ ఆర్ ఏ కన్నుమూత

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని పెదగొల్లలపాలెం వీఆర్ఏ గా విధులు నిర్వహిస్తున్న కొమ్ము సింహాద్రి (వి ఆర్ ఎ) గురువారం సాయంత్రం అకాల మరణం చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.మృతుడు సింహాద్రి కి భార్య గంగాభవాని, కుమార్తె హర్షిత, కుమారుడు వర్షిత్ లు ఉన్నారు . సింహాద్రి అకాల మరణం చెందడంతో కుటుంబీకులు కన్నీరు మున్నీరయ్యారు. గ్రామంలోని సర్పంచ్, ఎంపీటీసీ పలువురు నేతలు సింహాద్రి కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలిపారు.

గ్రావెల్ అక్రమ తవ్వకాలపై దాడులు

- రెండు జేసీబీలు, ఒక లారీ సీజ్

విశాలాంధ్ర-పరవాడ: పరవాడ మండలం దేశపాత్రునిపాలెం రెవెన్యూలో అక్రమ గ్రావెల్ తవ్వకాలపై బుధవారం రాత్రి రెవెనూ అధికారులు, పోలీసులు కలిసి దాడులు చేసారు. రెండు జేసీబీలు, ఒక లారీని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. సర్వే నెంబర్ 334 కొండ ప్రాంతంలో అక్రమ మైనింగ్ జరుపుతుండగా పట్టుకునామని పోలీస్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు తెలిపారు. అనుమతులు లేకపోవడంతో వాహనాలను అదుపులోకి తీసుకున్నామన్నారు. తదుపరి చర్యల నిమిత్తం మైన్స్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఇదిలా ఉంటే అక్రమ మైనింగ్ కు పాల్పడిన వ్యక్తి తమ వాహనాలను అడ్డదారుల్లో విడిపించుకునేందుకు గురువారం విశ్వ ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. ఈమేరకు కొందరు మైనింగ్ వ్యాపారులను రంగంలోకి దించినట్లు ఆరోపణలు వినిపిం చాయి. మైనింగ్ జరిగిన ప్రదేశంలో పక్కా కొలత లు వేస్తే కోట్లలో ఫైన్ విధించే అవకాశం ఉంది. దీంతో ఎలాగోలా తక్కువ పెనాల్టీతో బయట పడదా నికి ప్రయత్నించినట్లు చెబుతున్నారు. ఓ పక్క మైనింగ్ అధికారులు కూడా పరవాడలో రహస్యంగా సమావేశమయ్యారన్న పూకార్లతో ఈ ఆరోపణ లకు మరింత బలం చేకూరింది. ఈ మేరకు ఇండస్ట్రియల్ పార్క్ సమీపంలో తాత్కాలిక అనుమతులతో నడుపుతున్న క్వారీ సభ్యుడొకరు రంగంలోకి దిగినట్లు పుకార్లు హల్ చల్ చేశాయి. అయితే మైన్స్ ఏడీ మాత్రం అందులో నిజం లేదన్నారు. రెండు మూడు రోజుల్లో మైనింగ్ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి పోలీసు, రెవెన్యూ అధికారుల సమక్షంలో కొలతలు తీసి ఫైన్ విధిస్తామని చెప్పారు. పోలీస్, రెవెన్యూ అందుబాటులో లేకపోవడంతో కొలతలు వేయలేదని చెప్పారు.

ఘనంగా 1008 తామర పువ్వుల పూజ

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండల కేంద్రం ఎస్. రాయవరంలో శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెయ్యి ఎనిమిది తామర పువ్వుల పూజ ఘనంగా నిర్వహించారు. వైభవ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా గురువారం ఉదయం హోమం తో ప్రారంభమైన పూజా కార్యక్రమం సాయంత్రము కుంకుమ పూజ జరిపించారు. అనంతరము తామర పువ్వులతో మహిళా భక్తులు పూజను చేసి పురోహితుడు చెప్పిన కథను శ్రద్ధగా ఆలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు చక్రవర్తి ధర్మకర్తలు బొలిశెట్టి గోవిందరావు, శారద కుమారి తదితరులు పాల్గొన్నారు. ..

ఘనంగా మరిడిమాంబ పండగ

విశాలాంధ్ర-మాకవరపాలెం : మాకవరపాలెం మరియు తామరం గ్రామంలో గురువారం మరిడిమాంబ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ పండుగ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తామరంలో రాత్రికి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ తెలిపారు.

కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మెన్ గా బాధ్యతలు చేపట్టిన పివీజి

విశాలాంధ్ర- మాడుగుల: ఇటీవలే కూటమి ప్రభుత్వం కార్పొరేషన్ చైర్మన్లు ప్రకటించిన నేపథ్యంలో అనకాపల్లి జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గురువారం విజయవాడ గొల్లపూడి బీసీ భవన్ లో చైర్మన్లు, డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా మాడుగుల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పీ.వీ.జీ కుమార్, గవర కార్పొరేషన్ చైర్మన్ గా అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ సినీయర్ నాయకుడు మళ్ళ సురేంద్ర బీసీ భవన్ లో పదవీ ప్రమాణస్వీకారం చేపట్టారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ సోదరుడు రాజేష్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తదితరులు హాజరుయ్యారు.

మంచినీటి పథకాలకు క్లోరినేషన్ యూనిట్లు ఏర్పాటు

విశాలాంధ్ర-మాడుగుల: మాడుగుల మండలంలో గల అన్ని పంచాయతీల్లో 69 మంచినీటి పథకాలకు అనుసంధానం చేస్తూ క్లోరినేషన్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్టు ఎంపిడిఓ. కే.అప్పారావు గురువారం తెలిపారు. ఈ మేరకు వీరనారాయణంలో మంచి నీటి పథకానికి ఏర్పాటు చేసిన యూనిట్‌ని ఆయన గురువారం పరిశీలించారు.గ్రామ పంచాయితీల్లో గల వాటర్ టాంక్‌లు ఎత్తుగా ఉండడం వలన సిబ్బంది నిచ్చెన ఎక్కలేక, మెట్లు సరిగా లేక, కాళ్ళు నొప్పులు రావడం, వయస్సు సహకరించక పోవడం వంటి కారణాలు మూలంగా టాంక్ లలో బ్లీచింగ్ కలపడం అశ్రద్ధ చేసిన పక్షములో త్రాగునీరు వలన వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. కాబట్టి నేల మీద ఈ క్లోరినేషన్ యూనిట్లు ఏర్పాటు చేసినట్టయితే క్లోరిన్ టాబ్లెట్లు, లేదా క్లోరిన్ వాటర్ నేలమీద నుండి ఆ యూనిట్ ద్వారా ట్యాంక్ లకు పంపవచ్చన్నారు. కాబట్టి మాడుగుల మండలములోని అన్ని 69 టాంక్ లకు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ ఆదేశాల మేరకు వీటిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కోరారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం

విశాలాంధ్ర -నక్కపల్లి: మండలంలో గురువారం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మత్స్యకార సమస్యలపై తాసిల్దార్ నరసింహామూర్తి ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మత్స్యకార నాయకులు మాట్లాడుతూ మత్స్యకారులను ఎస్.టి జాబితాలో కలపాలి. పరిశ్రమలు స్థాపన వలన మత్స్యకారులైనా మాకు ఉపాది కోల్పోతున్నామని. ఎస్.టి జాబితాలో చేర్చాలని కోరారు. వేట నిషేధ విరామం నగదును వెంటనే చెల్లించి,మత్స్యకారులను ఆదుకోవాలి. రైతులకు మాదిరిగానే పరిశ్రమలు స్థాపనతో జీవనోపాది కోల్పోతున్న మత్స్యకారులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందజేయాలి. స్థానిక పరిశ్రమలలో మత్స్యకారులకు అర్హత మేరకు ఉద్యోగ అవకాశం కల్పించాలి.తుఫాను సమయంలో వేట లేక పస్తులు ఉంటున్న మత్స్యకారల గోడు మేరకు విపత్తు సమయంలో లేబర్ యాక్ట్ ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. వేట నిషేధ సమయంలో అందజేసే మత్స్యకార భరోసా వేట చేస్తున్న మత్స్యకారులతో పాటుగా చేపల వ్యాపారం చేస్తున్న మహిళలకు తమిళనాడు తరహాలో అందజేయాలన్నారు. ప్రతి మండలానికి ఒక జెట్టి నిర్మాణం చేపట్టాలని మత్స్యకారులకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక రెసిడెన్సిల్ పాఠశాల ఏర్పాటు చేయాలని గతంలో ఆదరణ పథకానికి నగదు చెల్లించిన వారికి వెంటనే పరికరాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు గోసల చిన తాతారావు వాసపల్లి శివ కొవిరి వెంకటేష్ కోదండ సిరిపిల్లా అప్పలరాజు పేర్ల శీను తదితరులు పాల్గొన్నారు.

ఇంటింట సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొనండి

విశాలాంధ్ర-మాడుగుల: ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమంలో ప్రతీ కుటుంబీకులు విధిగా పాల్గొనాలని గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి కోరారు. గురువారం మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రభుత్వపరమైన సంక్షేమ కార్యక్రమాలు కానీ, ప్రభుత్వ ప్రయోజనాలు కానీ పొందాలంటే ప్రతి ఒక్కరు సర్వేలో పాల్గని కుటుంబ వివరాలు తెలియజేయలన్నారు. మీ చుట్టుపక్కల వారు ఎవరైనా ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్తే వారికి సమాచారం అందించి కుటుంబంలో ఎవరో ఒక వ్యక్తి వచ్చి సర్వేలో పాల్గనే విధంగా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సర్వేలో పాల్గనకపోతే ప్రభుత్వ ప్రయోజనాలు లభించవన్నారు. కాబట్టి అందరూ సర్వేలో పాల్గనాలని కోరారు. అలాగే బ్యాంక్ అకౌంట్ కి ఫోన్ నెంబర్ విధిగా జత పరచాలని సూచించారు. ఎందుకు బ్యాంకును గాని పోస్ట్ ఆఫీసును గాని సంప్రదించాలన్నారు.

సినీ డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ పై రావికమతంలో కేసు నమోదు

విశాలాంధ్ర-రావికమతం: సినీ డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ పై కేసు నమోదు చేశామని రావికమతం ఎస్సై ఎం.రఘువర్మ తెలిపారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2024 మే 2న ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లు ఫోటోలు మార్ఫింగ్ చేసి వారిని కించపరిచే ఫోటోలను వర్మ ట్విట్టర్లో పోస్ట్ చేశారని మండలంలో గుడ్డిప గ్రామానికి చెందిన తెదేపా సోషల్ మీడియా ప్రతినిధి గల్లా నాని బాబు ఫిర్యాదు చేశారన్నారు. రాష్ట్రంలోనే కాక జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతుల కలిగిన వ్యక్తులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమాన నాయకుల ఫోటోలను ఆడవాళ్ళుగా చిత్రీకరిస్తూ ఫోటో మార్ఫింగ్ చేసి ట్విట్టర్లో పోస్ట్ చేశారని ఫిర్యాదులో వివరించారు. ఇది తమను ఎంతగానో బాధ కలిగించిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు మార్ఫింగ్, నేరంపై కేసు నమోదు చేసి గురువారం రావికమతం పోలీస్ స్టేషన్లో హాజరుకావాలని సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ కు హైదరాబాద్ వెళ్లి స్వయంగా 41 నోటీసు అందజేశామన్నారు. అయితే . వ్యక్తిగత పనులు కారణంగా వారం రోజులు గడువు ఇవ్వాలని రామ్ గోపాల్ వర్మ తరపున ఆయన లాయర్ నర్సీపట్నం కి చెందిన అడ్వకేట్ మాకిరెడ్డి బుల్లిదొర కోరారు అని ఎస్సై రఘువర్మ తెలిపారు.

యువత మాదకద్రవ్యాల మత్తులో పడొద్దు ...

-వాటి బారినపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు
- విశాఖ రేంజ్ డీఐజీ గోపినాధ్ జట్టి

విశాలాంధ్ర-పాయకరావుపేట: యువత మాదకద్రవ్యాల మత్తులో పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి. గోపినాధ్ జట్టి విద్యార్థులకు సూచించారు. శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు ఏర్పాటు చేసిన సంకల్పం కార్యక్రమంలో డిఐజి గోపీనాథ్ జట్టి మాట్లాడుతూ నేరప్రవృత్తి సమయానుగుణంగా, కాలానుగుణంగా మారు తుందని తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో యువత మాదక ద్రవ్యాలను రవాణా చేయడం, వాటిని అమ్మడం వంటివి చేపట్టి వారి బంగారు భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. యువత ఇటువంటి చర్య లలో పాల్గొన్నట్లయితే వారికి 20 సంవత్సరాల జైలు శిక్ష అనుభవించవలసి ఉంటుందని తెలిపారు. టెక్నాలజీ పెరగడం ద్వారా సోషల్ మీడియా లో ఇతరుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా నేరాలు చేయడం, తప్పుడు సందేశాలు ప్రచారం చేయడం, సైబర్ నేరాలు పెరుగుదల విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలని సూచించారు.మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు 9392918196 నెంబర్ కి సమాచారం అందజేయాలని, సమాచారం అందజేసిన వారి విషయాలు గోప్యంగా వుంచబడతాయని తెలిపారు. సైబర్ నేరాలు జరిగినపుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫిర్యాదు ద్వారా కేసు త్వరగా పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని, వీటిని నివారించడానికి పోలీస్ వ్యవస్థ నిత్యం తమ సామర్థ్యాన్ని పెంపొందించు కొంటూ, ప్రజలకు, యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నేరాలు జరిగిన తర్వాత సమస్యల పరిష్కరించే కన్నా, నేరం జరగకుండా ఉండడానికి పోలీస్ వ్యవస్థ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. దేశంలో గంజాయి రవాణా, ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాల నుంచి జరుగుతున్నాయని ప్రభుత్వం సీరియస్ గా ఉందని తెలిపారు. అల్లూరు జిల్లా 11 మండలాల్లో గంజాయి సాగు ఎక్కువగా పండిస్తున్నారని, గంజాయి సాగును ధ్వంసం చేసేందుకు డ్రోన్ ద్వారా సర్వే చేసి గుర్తిస్తున్నామని తెలిపారు. పదివేల ఎకరాలలో 11 వేల మంది రైతులు ఇతర పంటలు వేసుకునేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఒక్కసారి సరదాగా చెయ్యాలని అనిపించే అలవాట్లు, స్నేహితుల ప్రోద్భలంతో పార్టీల నందు సరదా కోసం మొదలుపెట్టి దురలవాట్ల జోలికి వెళ్లకూడదని విద్యార్థులకు తెలిపారు. చదువుపై దృష్టి సారించి ఉన్నత గమ్యాలను చేరుకోవడానికి నిత్యం శ్రమించాలని తెలిపారు. విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడకం వలన కలిగే అనర్థాలను వీడియోల ద్వారా ప్రదర్శించారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని తయారు చేయడానికి విద్యార్థులు కృషి చేయాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డి.ఐ.జి గోపినాధ్ జట్టి ని, ఎస్పీ తుహిన్ సిన్హా లను శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ జ్ఞాపికను బహూకరించి, దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో నర్సీపట్నం డి.ఎస్.పి. జి.ఆర్.ఆర్. మోహన్, సి.ఐలు జి. అప్పన్న, రామకృష్ణ, కూమారస్వామి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో లా విద్యార్థినిపై లైంగిక దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

- బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- ఎస్ఎఫ్ఐ డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ విజయనగరం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రోజురోజుకు పెరిగిపోతున్న అత్యాచార ఘటనలను నివారించాలని కోరుతూ విద్యార్థులు ఆందోళన బాటపట్టారు. కాంప్లెక్స్ వద్ద విద్యార్థులు సాయంత్రం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కోకన్వీనర్ భారతి మాట్లాడుతూ రోజురోజుకు రాష్ట్రంలో అత్యాచార ఘటనలు పేరుకుపోతున్నాయని నిన్నటికి నిన్న విశాఖలో లా విద్యార్థిని ప్రేమ పేరుతో వంచించి అత్యాచారానికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వీటికి కారణమైన డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలను రాష్ట్రంలో నిరోధించాలని ప్రభుత్వం ఆ దిశగా యుద్ధపాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అత్యాచారానికి గురికాబడ్డ లా విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ విద్యార్థులపై మహిళలపై ఆకృత్యాలు జరుగుతూనే ఉన్నాయని వీటిని నివారించాల్సిన ప్రభుత్వం రాజకీయాలే కాలయాపనగా ప్రవర్తిస్తుందని విమర్శించారు. తక్షణమే రాష్ట్రంలో అదుపు తప్పిన శాంతిభద్రతలను కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు. అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని , లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు అందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి రాము, జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్,జిల్లా సహాయ కార్యదర్శి వి రమేష్, శిరీష నాయకులు సోమేశ్, రాజు ,రాహుల్ ,కుమార్ స్వామి ,మురళి తదితరులు పాల్గొన్నారు.